ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888


Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -323 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 10 మార్చి 2026

## 25 రోజుల తర్వాతే గ్యాస్ బుకింగ్



**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
25 రోజుల తరువాతే గ్యాస్ రీ ఫిల్ బుకింగ్ చేసుకోవాలని కేంద్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దేశంలో నెలకొన్న గ్యాస్ కొరతతో సిలిండర్ బుకింగ్ వ్యవధిని పెంచుతున్నట్లు పేర్కొంది. ఇప్పటివరకూ 21 రోజుల తరువాత రీఫిల్ బుక్ చేసుకోవచ్చుననే నిబంధన ఉంది. ఆ నిబంధనను కేంద్రం సవరించింది. రీ ఫిల్ బుకింగ్ గడువును 25 రోజులకు పొడిగించడం ద్వారా ప్రభుత్వం బుకింగ్‌లను నియంత్రిస్తోంది. పూర్తిస్థాయిలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెబుతోన్న కేంద్రం మరోవైపు బుకింగ్ సమయాన్ని అమాంతం పెంచడం గృహ వినియోగదారులను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. గతంలో 55 రోజులకోసారి బుక్ చేసుకునేవారు సైతం ప్రస్తుత పరిస్థితుల్లో 15 రోజులకే బుక**మిగతా 2లో...**



## కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు**
**కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ**
**రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు**

**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. **మిగతా 2లో...**




# గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం

**నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ**

**ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం**
**రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు**
**కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి**
**గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ**



**నంద్యాల, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. **మిగతా 2లో...**

## శాంతివైపే..

**చర్చలు, దౌత్యానికే ప్రాధాన్యత**
**భారతీయుల భద్రతే ముఖ్యం**
**పశ్చిమాసియాలో పరిణామాలపై పార్లమెంట్‌లో మంత్రి జై శంకర్ ప్రకటన**

**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
శాంతికే భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి వుంటుందని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ స్పష్టం చేశారు. చర్చా, దౌత్య వేదికలకు ప్రాధాన్యత నివ్వాలన్నది భారత్ అభిమతమని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాలపై సోమవారం ఆయన పార్లమెంట్ ఉభయ సభల్లో ఒక ప్రకటన చేశారు **మిగతా 2లో....**



## కాల్పుల విరమణకు ఇరాన్ 'నో'

**ఇరాన్ సుప్రీం నేతగా మొజ్తాబా ఖమేనీ**
**నూతన సుప్రీం నేతకు పుతిన్ అభినందనలు**
**మొజ్తాబాపై దాడులు చేస్తే వ్యతిరేకిస్తాం : చైనా**
**నెతన్యాహుతో చర్చించాకే ముగింపుపై నిర్ణయం : ట్రంప్**

**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
అయతొల్లా మొజ్తాబా ఖమేనీ ఇరాన్ నూతన సుప్రీం నేతగా నియమితుడైన తర్వాత ఇజ్రాయిల్ సోమవారం క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. టెహ్రాన్, ఇస్ఫహాన్, దక్షిణ**మిగతా 2లో...**



## ఏపీ మద్యం కుంభకోణం కేసు.. ఈడీ దర్యాప్తు ముమ్మరం

**ఈడీ విచారణకు హాజరైన ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య**
**రెండు గంటల విచారణ తర్వాత వెళ్లిపోయిన ధనుంజయరెడ్డి**
**నగదు రూపంలో లావాదేవీలపై ఈడీ అధికారుల ప్రశ్నలు**

**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో విచారణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముమ్మరం చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న కె.ధనుంజయరెడ్డి , కృష్ణమోహన్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడు, చాణక్య ఈరోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. **మిగతా 2లో...**



## 'ఫైళ్ల దహనం' తీవ్రమైన నేరం

**రికార్డ్ రూమ్‌లో మంటలెలా వచ్చాయి?**
**మదనపల్లిలో ఫైళ్ల దహనం కేసులో నిందితులకు సుప్రీంకోర్టు షాక్**
**దీని వెనుక ఉన్న ప్లాన్ ఏమిటి? పోలీసులు లోతుగా విచారించాలి**
**మదనపల్లె ఫైళ్ల దహనం కేసులో సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు**
**పెద్దిరెడ్డి అనుచరుడు మాధవరెడ్డి తదితరుల ముందస్తు బెయిల్‌కు నో**
**పిటిషన్ కొట్టివేత.. హైకోర్టు ఆదేశాల్లో జోక్యానికి నిరాకరణ**


**న్యూఢిల్లీ, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఫైళ్ల దహనం కేసులో నిందితులకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. వారికి ముందస్తు బెయిల్‌ను కోర్టు నిరాకరించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు ఎటువంటి బలమైన కారణాలు కనిపించడం లేదంటూ, నిందితుల పిటిషన్లను కొట్టివేసింది. ఫైళ్ల దహనం తీవ్రమైన నేరం అని **మిగతా 2లో...**



## అవి ప్రభుత్వ హత్యలే: షర్మిల

**రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి**
**ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ**
**11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ**
**మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్**
**బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు**

**రాజమండ్రి మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు.
రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో **మిగతా 2లో...**





## తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

**ధృవీకరణ పత్రాలు అందచేత**

**హైదరాబాద్, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వేం నరేంద్ర రెడ్డి, **మిగతా 2లో...**

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

**ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు**
**ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ**
**క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు**మిగతా 2లో...**



# గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం

**మొదటిపేజీ తరువాయి**

రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు



ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం




అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# శాంతివైపే..

**మొదటిపేజీ తరువాయి**

తక్షణమే ఉద్రిక్తతల తగ్గింపు నకు చర్యలు తీసుకోవాలని, సంయమనం పాటించాలని కోరారు. పౌరుల భద్రతకు హామీ కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. పశ్చిమాసియాలో పెచ్చరిల్లిన పరిస్థి తులు మనందరికీ తీవ్ర ఆందోళనను కలిగిస్తు న్నాయన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి చర్చలు జరపడమే అత్యంత సమర్ధవంతమైన పరిష్కార మార్గమని, దీన్ని అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రాం తంలోని అన్ని దేశాల సార్వభౌమాధికారా న్ని, ప్రాదేశిక సమగ్రతను అందరూ గౌరవించా ల్సిందేనని స్పష్టం చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల సంక్షేమం, భద్రతకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. అక్కడి పరిణామాలను ప్రధాని మోడీ ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నారన్నారు. ఘర్షణలు చెలరేగినప్పటి నుంచి నిరంతరంగా అక్కడి పరిస్థితులను మదింపు చేస్తున్నామన్నారు.

మోడీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ సమావేశమై అక్కడి భారతీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించిందన్నారు. ఇంధన భద్రతకు, చమురు, గ్యాస్ సరఫరాకు ఆ ప్రాంతం కీలకమైనది, గల్ఫ్ ప్రాంతానికి భారత్ ప్రధాన వాణిజ్య భాగస్వామి అని, ఏటా దాదాపు 200 బిలియన్ల డాలర్ల మేరకు వాణిజ్యం జరుగుతుందని చెప్పారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ భద్రతకు ఎదురవుతున్న పర్యవసానాలపై, ఆర్థిక, వాణిజ్య కార్యకలాపాలపై కమిటీ దృష్టి పెట్టిందని చెప్పారు. ఆ ప్రాంతంలోని అన్ని దేశాల అధిపతులతో భారత్ మాట్లాడిందన్నారు. ఆయా దేశాల్లో భారతీయుల భద్రతకు అన్ని చర్యలు తీసుకుంటామని వారు కూడా హామీ ఇచ్చారన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించేందుకు, భారతీయుల అభ్యర్థనలపై స్పందించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. తాజాగా మార్చి 5న ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చితో మాట్లాడారనని, రాబోయే రోజుల్లో కూడా ఈ సంభాషణలు కొనసాగుతాయని చెప్పారు. ఇరాన్ నౌక ఐఆర్ఐఎస్ లావాన్‌కు కోచిలో ఆశ్రయం ఇచ్చామని, మానవతా ప్రాతిపదికనే ఈ అనుమతి ఇచ్చామని చెప్పారు."మనకు సంబంధించినంత వరకు భారతీయుల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యత. ఈ సున్నితమైన పరిస్థితులు నెలకొన్న తరుణంలో మన ఇంధన సంస్థల ప్రయత్నాలకు అవసరమైన చోట భారత దౌత్యం మద్దతిస్తుంది." అని జైశంకర్ స్పష్టం చేశారు.

# కాల్పుల విరమణకు ఇరాన్ 'నో'

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్‌పై పెద్ద ఎత్తున దాడులు చేశామని ఇజ్రాయిల్ తెలిపింది. ఇస్ఫహాన్ గవర్నరేట్ భవనంపై జరిగిన దాడిలో ముగ్గురు గాయపడగా ఇద్దరు ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుబడి ఉన్నారు. హెజ్బొల్లాతో సంబంధం ఉన్న సంస్థకు చెందిన శాఖలపై దాడులు చేస్తానని ముందుగానే హెచ్చరించిన ఇజ్రాయిల్‌లెబనాన్ రాజధాని బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలపై దాడి జరిపింది. ఇజ్రాయిల్ వైపు నుంచి జరుగుతున్న దాడులు ఉధృతం కావడంతో లెబనాన్ ప్రజలు అరిడా సరిహద్దును దాటి లిబియాకు చేరుకుంటున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి ఇప్పటి వరకూ ఇజ్రాయిల్ జరిపిన దాడులలో లెబనాన్‌లో 83 మంది చిన్నారులు చనిపోయారని యునిసెఫ్ వివరించింది. దక్షిణ లెబనాన్‌పై జరిగిన దాడిలో ఇద్దరు పారా మెడికల్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. లెబనాన్ పరిస్థితిపై చర్చించేందుకు భద్రతా మండలిని అత్యవసరంగా సమావేశపరచాలని ఫ్రాన్స్ కోరింది. అటు ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలలోని అమెరికా కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని విస్తృతంగా దాడి చేస్తోంది. ఆదివారం రాత్రి బహ్రెయిన్‌లోని సిత్రా దీవిపై ఇరాన్ జరిపిన డ్రోన్ దాడిలో 32 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని బహ్రెయిన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణిని నాటో రక్షణ వ్యవస్థలు తటస్థం చేశాయని టర్కీ చెప్పింది. భద్రతాపరమైన ముప్పు పెరిగే అవకాశం ఉన్నం దున ఆవాసాలను వదిలి బయటికి రావద్దని ఖతార్ తన ప్రజలకు సూచించింది. తమ నౌకాదళం కువైట్‌లోని అదిరి హెలికాప్టర్ స్థావరంపై డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులతో దాడి చేసిందని ఇరాన్ ఐఆర్‌జీసీ ఒక ప్రకటన చేసింది. స్థావరంలోని ఇంధన, గ్యాస్ ట్యాంకు లను, అమెరికా హెలికాప్టర్ ర్యాంపులను, లాజిస్టిక్ సౌకర్యాలు ధ్వంసమయ్యాయని చెప్పింది. ఇదిలావుండగా దాడులు కొనసాగి నంత కాలం కాల్పుల విరమణ కోసం మధ్య వర్తిత్వ ప్రయ త్నాలు జరపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖై స్పష్టం చేశారు. స్వీయ రక్షణకు ఇరాన్ ప్రయత్నాలు కొనసాగుతాయని చెప్పారు. తుర్కియే, అజర్‌బైజాన్, సైప్రస్‌పై తాము దాడులు జరుపుతున్నామంటూ వస్తున్న వార్తలను ఆయన తోసిపుచ్చారు. ఇరాన్ చమురు నిల్వలపై అమెరికా, ఇజ్రాయిల్ కన్నేశాయని, ఆ దేశాల దాడులు అంతర్జాతీయ చట్టాలను ప్రమాదంలో పడేస్తున్నాయని ఆరోపించారు.

### భగ్గుమన్న చమురు ధరలు

యుద్ధం కారణంగా సరఫరాలకు తీవ్ర ఆటంకం ఏర్పడడంతో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్యారల్ ముడి చమురు ధర వంద డాలర్లు పెరిగింది. బ్రెంట్ ముడి చమురు (తేలికపాటి, తియ్యని చమురు) 2022 తర్వాత తొలిసారిగా 114 డాలర్లు దాటింది. హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో సౌదీ అరేబియా సంస్థ అరామ్కో రెండు చమురు క్షేత్రాలలో ఉత్పత్తిని నిలిపివేసింది. అనేక అరబ్ దేశాలు కూడా చమురు ఉత్పత్తిలో కోత విధిం చాయి. పెరుగుతున్న చమురు ధరలపై చర్చిం చేందుకు జీ7 దేశాలు అత్యవసర సమావేశాన్ని నిర్వహించాయి. బ్రిటన్ ఛాన్సలర్ రాచల్ రీవ్స్ సహా ప్రముఖ పారిశ్రామిక దేశాల ఆర్థిక మంత్రులు ఈ సమావేశానికి హాజర య్యారు. యుద్ధం కారణంగా కలిగే ఆర్థిక ప్రభా వంపై చర్చించారు. ఇంధన సరఫ రాలకు దీర్ఘ కాలం ఆటంకం ఏర్పడుతుందన్న భయాం దోళనల నేప థ్యంలో అంతర్జాతీయ చమురు ధర సుమారు 120 డాలర్లకు చేరింది.

### పరస్పర నిర్ణయం మేరకే యుద్ధం ముగింపు : ట్రంప్

ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూను సంప్ర దించి ఇరాన్ యుద్ధాన్ని ఎప్పుడు ముగించాలో నిర్ణయిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. ఇరాన్‌పై జరుపుతున్న దాడుల విష యంలో బ్రిటన్ అను సరిస్తున్న వైఖరిపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ టెలిఫోన్ సంభాషణ జరిపారు. మధ్య ప్రాచ్యానికి యుద్ధ విమాన వాహక నౌకలను పంపాలని అనుకుంటు న్నామని స్టార్మర్ చేసిన ప్రకటనపై ట్రంప్ స్పందిస్తూ ఇప్పటికే గెలిచిన యుద్ధా నికి వాటి అవసరం ఏముం దని ప్రశ్నించారు. మధ్యప్రాచ్యంలో కొన సాగుతున్న యుద్ధం కారణంగా లెబనాన్ పార్లమెంట్ పదవీకాలాన్ని రెండు సంవత్సరాల పాటు పొడిగించారు.

# అవి ప్రభుత్వ హత్యలే: షర్మిల

**మొదటిపేజీ తరువాయి**

మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు.

ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని



ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు.

ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## ఏపీ మద్యం కుంభకోణం కేసు..

# ఈడీ దర్యాప్తు ముమ్మరం

**మొదటిపేజీ తరువాయి**

రెండు గంటల విచారణ తర్వాత కృష్ణమోహన్‌రెడ్డి వెళ్లిపోగా... ఇతర నిందితులను అధికారులు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో మద్యం పాలసీని ఎలా రూపొందించారు? కేవలం నగదు రూపంలోనే లావాదేవీలు ఎందుకు నిర్వహించారు? అనే అంశాలపై ఈడీ అధికారులు ఆరా తీశారు. ముఖ్యంగా పాప్యులర్ బ్రాండ్లను కాదని, కొత్త బ్రాండ్లకు అనుమతులు ఇవ్వడం వెనుక ఉన్న కారణాలపై సమాచారాన్ని రాబట్టేందుకు ఈడీ అధికారులు ప్రయత్నించారు.. ఈ కుంభకోణం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ. 4,000 కోట్ల నష్టం వాటిల్లిందని ఈడీ ప్రాథమికంగా అంచనా వేసింది.

అక్రమ సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించి, తిరిగి నిందితుల ఖాతాల్లోకి చేరేలా ప్రణాళిక రచించినట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో నిందితులైన రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డి, చాణక్యలకు చెందిన రూ. 441 కోట్లకు పైగా విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.

# కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచరాణ జరిపింది. ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరగా.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

**మొదటిపేజీ తరువాయి**

ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

**మొదటిపేజీ తరువాయి**

అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను వీరికి అందజేసినట్లు తెలిపారు. అభిషేక్ మను సింఘ్వీ తరపున అడ్వకేట్ సుందర్ చౌహాన్ అందుకున్నారు. వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి వచ్చి ధృవీకరణ పత్రం స్వీకరించారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

# 25 రోజుల తర్వాతే గ్యాస్ బుకింగ్

**మొదటిపేజీ తరువాయి**

చేస్తున్నారని, అందువల్లే గడువు పెంచుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.60, వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 భారం వేసిన సంగతి తెలిసిందే. గ్యాస్ కొరత, ధరల పెంపు నేపథ్యంలో కమర్షియల్ గ్యాస్ వినియోగించే హోటళ్లు, రెస్టారెంట్లు ధరలను మరింత పెంచే అవకాశముందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

# 'ఫైళ్ల దహనం' తీవ్రమైన నేరం

**మొదటిపేజీ తరువాయి**

వ్యాఖ్యానించింది. ఫైళ్ల దహనం కేసులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు వంకిరెడ్డి మాధవరెడ్డి, ఇతరుల ముందస్తు బెయిల్‌ను నిరాకరిస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ, వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. నిందితుల తరపున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రినాయుడు, రాష్ట్రప్రభుత్వం తరపున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. నిందితుడికి ఘటనతో సంబంధం లేదని, మంత్రి వద్ద పీఏగా పనిచేశారనే కారణంతోనే ఈ కేసులోకి లాగారని దామా శేషాద్రినాయుడు వాదించారు. ఆ ఘటన జరిగినప్పుడు అక్కడ ఆయన లేరని, అప్పటికి ఆరు నెలలుగా విదేశాల్లో ఉంటున్నారన్నారు.

ఆయనకు వ్యతిరేకంగా పోలీసుల వద్ద సరైన ఆధారాలు లేవని, కేవలం అనుమానంతోనే కేసు పెట్టారని పేర్కొన్నారు. నిందితుల తరపు వాదనలు విన్న బెంచ్, ప్రభుత్వ కార్యాలయంలో ఫైళ్ల దహనం అత్యంత తీవ్రమైన నేరమని అభిప్రాయపడింది. "రికార్డ్ రూమ్‌లో మంటలు ఎలా అంటుకున్నాయి? దాని వెనుక ఉన్న ప్లాన్ ఏమిటి? అనే విషయాలను పోలీసులు లోతుగా విచారించాల్సి ఉంది" అని వ్యాఖ్యానించింది. నిందితుడు విదేశాల్లో ఉన్నారనే కారణంతో విచారణ నుంచి తప్పించుకోలేరని, ఇటువంటి కేసుల్లో మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. చట్టప్రకారం విచారణ కొనసాగాలని, ఇందుకు నిందితుడు సహకరించాలని స్పష్టం చేసింది.

# పేద ముస్లింలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**పంపిణీ చేసిన గౌసర్ పల్లి మహమ్మద్ రఫీ**

**రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి**

**తల్లిదండ్రుల స్ఫూర్తితో తన వంతు సేవ**



**అనంతపురం సంక్షేమం, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):** రంజాన్ పండుగ సందర్భంగా బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గౌసర్ పల్లి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. నగరానికి చెందిన ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా నిత్యవసరాలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. నగరంలోని హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలోనున్న ఓ భవన సముదాయంలో సోమవారం ఉదయం 11:30 గంటలకు సన్నిహితులు రోటరీ సీనియర్ సభ్యులు , రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆర్ట్స్ కాలేజ్ అనంతపురం మేజర్ డాక్టర్ బి. మురళీధర్ రావు, రిటైర్డ్ ప్రిన్సిపల్ , రోటరీ సీనియర్ సభ్యులు డాక్టర్ కల్లూరి ఆనందరావు, రోటరీ క్లబ్ ఎలెక్ట్ సెక్రటరీ ఎన్నికైన కార్యదర్శి కొడవండ్ల శాంతరాజ్ తదితరులతో కలిసి మహమ్మద్ రఫీ నిత్యవసరాలను పంపిణీ చేశారు. తనకు ఉన్న వాటిలో కొంత సహాయం అందజేస్తూ.. ప్రతి సంవత్సరం పేద ముస్లిం కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందిస్తూ ఆ కుటుంబాలకు ఆపన్న హస్తం అందజేస్తున్నారు. తన తల్లిదండ్రుల ప్రేరణతో ఆపదలో ఉన్న వారికి తన వంతు సహాయాన్ని అందిస్తూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందులో భాగంగా ముస్లిం పేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి కలిపి 25 కేజీల రైస్ ప్యాకెట్ ,కేజీ గోధుమపిండి, కేజీ ఆయిల్ ప్యాకెట్, కేజీ సేమియాల ప్యాకెట్ ,కారంపొడి ప్యాకెట్, పసుపు పొడి ప్యాకెట్, కేజీ చక్కెర తదితర నిత్యవసరాలను అందించారు. మహమ్మద్ రఫీ దాదాపు రూ.10 రూపాయల చొప్పున ఖర్చు చేసి నిత్యవసరాలు అందించి మానవత్వం చాటుకున్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ఆ ముస్లిం పేద కుటుంబాలలో కాస్తంత వెలుగును నింపారు. ఈ రంజాన్ పండుగకు ఈ నిత్యవసర సరుకులు తమకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.నిత్యవసర సరుకులు అందుకున్న ముస్లిం కుటుంబాలు మహమ్మద్ రఫీకి కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో ఉన్న తమకు నిత్యవసరాలు పంపిణీ చేయడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

**తల్లిదండ్రులు నేర్పిన సేవామార్గం .. తనవంతు సహాయం**

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గౌసర్ పల్లి మహమ్మద్ రఫీ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా తనవంతుగా నిరుపేద ముస్లిం కుటుంబాలను ఆదుకోవడం నా బాధ్యత అని అన్నారు. దేవుడు నాకు కల్పించిన శక్తి మేరకు ఉన్నంతలో కొంత సహాయం చేయడానికి ఎప్పుడూ వెనకాడనని, నాకు నా తల్లిదండ్రులు నేర్పిన సేవా మార్గంలోనే తన వంతు సహాయం చేశానన్నారు. పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవడానికి తనవంతుగా నిత్యవసరాలు అందజేసినట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో మేకల చంద్రశేఖర్, ఊరిందిల్ల భాష తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డు

## - చెక్కభజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్




**మార్కాపురం, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్):** మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మార్కాపురం పట్టణంలో గోల సత్యనారాయణ కమిటీ హాల్ లో ముఖ్యఅతిథిగా పి.వి.పి అంజనీ కుమారి సి.ఎస్సి కోర్టు సీనియర్ సూపర్నెంట్ చేతుల మీదుగా ఈ అవార్డు ను చెక్కభజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ కు అందజేశారు. నంద్యాల జిల్లా సిరివెళ్ల మండలం గుండంపాడు గ్రామం గ్రామానికి చెందిన బొప్పా వెంకటసుబ్బమ్మ, బాలనాగన్న దంపతులకు ముగురు సంతానం సంతానం అందులో మొదటి సంతానం బొప్పా ఈశ్వర్ గౌడ్ చిన్నతనంలో నుండి కళా రంగాలలో ఎంతో ఇష్టమైన గ్రామీణ ప్రాంతాలలో ప్రాచీనమైన కళ చెక్కభజన, జడకోపు, కోలాటం రంగాలలో నేర్చుకోవాలని ఆసక్తితో కడప జిల్లా చెక్కభజన గాన కోకిల గురువు నాయన పల్లి ఓబులేసు దగ్గర 2003 సంవత్సరంలో చెక్కభజనను నేర్చుకున్నారు 2005 నుండి చెక్కభజన గురువుగా ఎదిగి చాలా గ్రామాలలో, పట్టణ ప్రాంతాలలో, తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో చెక్కభజన కళా రంగాలలో మంచి గుర్తింపు పొందిన గురువుగా మదర్ థెరీసా జాతీయ సర్వీస్ ఫౌండేషన్ వారు చెక్క భజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ కు అవార్డును అందజేశారు. చెక్క భజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ మాట్లాడుతూ మదర్ థెరీసా జాతీయ సర్వీస్ గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.చెక్క భజన గురువు బొప్పా ఈశ్వర్ గౌడ్ కు అవార్డు రావడంతో గుండంపాడు గ్రామ ప్రజలు ,పెద్దలు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# యెమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్‌పై ఉద్యోగాల పేరుతో డబ్బులు తీసుకొని మోసం

**-ఒక్కొక్కరి నుండి 2.50 లక్షలు వసూలు చేసినట్లు బాధితుల ఫిర్యాదు**

**-"69 బ్యాచ్" పేరిట బెదిరింపులు చేస్తున్నారని ఆరోపణ అధికారులకు వినతి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలు తీసుకొని మోసం చేసినట్లు యెమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్‌పై ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ మేరకు బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.బాధితుల వివరాల ప్రకారం, యెమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దూదేకుల నజీర్ అహ్మద్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి వద్ద నుండి సుమారు ₹2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు) తీసుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా కొలురాజు అనే వ్యక్తి ద్వారా మాట్లాడి డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు. వారి మాటలు నమ్మి ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలలో అప్పులు చేసి, ఆభరణాలు తాకట్టు పెట్టి డబ్బులు ఇచ్చినట్లు బాధితులు పేర్కొన్నారు.అయితే మూడు సంవత్సరాలు గడిచినా ఉద్యోగం ఇవ్వకపోగా తీసుకున్న డబ్బులు కూడా తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. అప్పులు చేసి వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, దీనివల్ల కుటుంబాలలో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు.ఇటీవల ఈ విషయం బయటకు రాకుండా ఉండేందుకు "69 బ్యాచ్" పేరిట తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల ద్వారా బెదిరింపులు చేయిస్తున్నారని బాధితుడు ఆరోపించారు. డబ్బులు అడిగితే రేపు ఇస్తాము మర్నాడు ఇస్తామని చెప్పి చెల్లెలి చెక్కులు మాకిచ్చి అవి బ్యాంకులో చెల్లవని తెలుసుకున్న తర్వాత వారి వద్దకు వెళ్లి అడగగా మీరు ఎవరు చెప్పుకుంటారో చెప్పుకోండి అని అవమానకరంగా మాట్లాడారు ఇదే విషయమై వారు కొంతమంది వ్యక్తులను మా వద్దకు పంపించి భయపెట్టడం జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా స్థానికంగా కొందరు వ్యక్తులను ప్రభావితం చేసి తనపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని కూడా పేర్కొన్నారు.
తమకు లేదా తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరిగినా సంబంధిత వ్యక్తులే బాధ్యులు అవుతారని ముందుగానే పేర్కొంటూ ఈ విషయంపై పూర్తి స్థాయి విచారణ జరిపించి న్యాయం చేయాలని అధికారులను బాధితులు కోరారు.

# బకాయిలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు తప్పదు

**మొండి బకాయిదారులపై కఠిన చర్యలు**

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులు, తాగునీటి కొళాయి చార్జీలు బకాయి పెట్టి నిర్లక్ష్యం చేస్తున్న మొండి బకాయిదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరించారు. బకాయిలు చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసేందుకు అవసరమైన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, ఇంజినీరింగ్, నోడల్ అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో ఆస్తి పన్ను మరియు తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై కమిషనర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బకాయిల వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. మొండి బకాయిదారులకు నెలాఖరు వరకు వేచి చూడాల్సిన అవసరం లేదని, చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. బకాయిలు చెల్లించని వారి ఆస్తుల జప్తుకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.
అదే విధంగా బకాయిల వసూళ్ల కోసం న్యాయస్థానాల ద్వారా కేసులు నమోదు చేయడం, రెవెన్యూ రికవరీ చట్టం కింద రెవెన్యూ శాఖకు లేఖలు రాయడం వంటి చర్యలను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లను కూడా వేగవంతం చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోటపేట కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన







**బేతంచెర్ల ప్రతినిధి, మార్చి 09,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల పట్టణంలోని కోటపేట కాలనీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంమాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సోమవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ను మాజీ మంత్రి బుగ్గన ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కాలనీలో పలు సమస్యలను మాజీ మంత్రి బుగ్గన దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా నీళ్ల సమస్యను తెలిపారు. బేతంచెర్ల పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 351 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ ద్వారా పైప్లైన్ ఏర్పాటుచేసి తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంతో చొరవ చూపారని, అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రస్తుతం వారానికి ఒకసారి నీళు వదులుతున్నారని, డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే 24 గంటలు నీరు అందుబాటులో ఉండేదని, నగర పంచాయతీ చైర్మన్ మీరు ఎన్నుకున్న వ్యక్తి అయినా అధికార పార్టీ నాయకులు చెప్పిందే చెల్లుబాటు అవుతుందని మాజీ మంత్రి బుగ్గన అన్నారు. ఈ కార్యక్రమంలోనగర పంచాయతీ చైర్మన్ జున చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు సునీల్, వైసీపీ నాయకులు మనమోహన్ రెడ్డి, అల్తాఫ్ సలీం, కాజా, ఆలీబాబా, ××× కాజా, బ్రహ్మానాయుడు, పబ్లిసిటీ వింగ్ వాలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, ఆచారి, రహిమాన్, చాంద్, మదీన వలి , తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి బుగ్గని మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తపేట రజకులు




**బేతంచెర్ల ప్రతినిధి, మార్చి 09,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల కేంద్రంలోని కొత్తపేట కాలనీకి చెందిన రజకులు సోమవారం రోజు వైయస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్,రాష్ట్ర మాజీ మంత్రిబుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ని మర్యాదపూర్వంగా కలిసి గజమాలతో సత్కరించారు. వారి సమస్యలు బుగ్గన దృష్టికి తీసుకెళ్లారు వాళ్ల సమస్యలను తెలుసుకున్న బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**యుద్ధం వద్దు శాంతి ముద్దు**

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న**




**ఓర్వకల్లు ప్రతినిధి, మార్చి 09,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
అమెరికా ప్రోత్సాహంతో జరుగుతున్న యుద్ధాల వల్ల భారీగా పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని, ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా ఉన్మాదం నశించాలని కోరుతూ సోమవారం రోజున,ఓర్వకల్లు బస్టాండులో సిపిఎం పార్టీ మండల నాయకులు ఎస్ మధుసూదన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి నాగన్న మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ముసుగులో చిన్నపిల్లలు, పాఠశాలలు, ఆస్పత్రులు నివాస ప్రాంతాల పైన కూడా ఇజ్రాయిల్ దాడి చేసి అమాయకుల ప్రాణాలు తీయడాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించాలని అలాగే యుద్ధం కారణంగా పెరిగిన వంట గ్యాస్ ధర 60, కమర్షియల్ గ్యాస్ ధర 114 ను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అమాయకుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్న యుద్ధాన్ని ఆపడానికి భారత ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, కోరారు భారతదేశానికి ఉపయోగపడే ఇరాన్ పట్ల మోడీ వైఖరి సరైనది కాదని ఆరోపించారు. గ్యాస్ ధరలు పెరగడం ద్వారా ప్రజల పైన ఇతర వినియోగదారుల పైన భారీగా భారాలు పడి ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, యుద్ధాన్ని ఆపడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో శేషయ్య కృష్ణుడు ఆనంద రవి హరికుమార్ శ్రీరాములు కృష్ణవేణమ్మ దేవరాజు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ కార్యకర్త మృతి నివాళులర్పించిన మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



**బేతంచర్ల ప్రతినిధి, మార్చి 09,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల మండల కేంద్రంలోని జండా పేట కాలనీకి చెందిన(అగ్రికల్చర్ ఆఫీస్ సమీపాన)వైసీపీ కార్యకర్త బండికారి భాస్కర్ (52) అనారోగ్యంతో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి భాస్కర్ మృతి పట్ల సంతాపం తెలిపారు. వారి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి మృతునికుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట నగర పంచాయతీ చైర్మన్ జున చలం రెడ్డి, మండల సీనియర్ వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, తిమ్మయ్య, దాసరి వెంకటేశ్వర్లు, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, లోడింగ్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 580 మంది విద్యార్థులు.. మూడు పరీక్ష కేంద్రాలు



**బండి ఆత్మకూరు, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్):-** పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. బండి ఆత్మకూరు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కలిపి 580 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు యశోద, మోహన్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సోమవారం విలేకరులతో మాట్లాడారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 16 నుంచి ఏప్రిల్ ఒకటో తారీకు వరకు పరీక్షల నిర్వహణ ఉంటుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలను కేటాయించినట్లు వారు వివరించారు. బండి ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు, ఏపీ మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రంలో 220 మంది విద్యార్థులు , సంత జుటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 120 మంది పరీక్షలు రాయనున్నట్లు వారు వివరించారు. ఇప్పటికే ఆయా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఫర్నిచర్, త్రాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం వంటి సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12 45 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకోవాలన్నారు. కాగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులు, సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు, సెలవు దినాల్లో అదనపు తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని వారు సూచించారు.

# శనగ రైతులను ఆదుకోవాలనీ వినతి



**బండి ఆత్మకూరు, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్):-** జిల్లాలోని శనగ రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి కోరారు. నంద్యాలలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లాలోని శనగ రైతుల పక్షాన ఆయన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా నాయకులతో కలిసి పీజేఆర్ఎస్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా శనగ రైతులు గిట్టుబాటు ధర దక్కక తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వమే శనగ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల నుంచి శనగలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే గిడ్డంగుల్లో నిల్వ ఉన్న శనగలకు అదనంగా క్వింటాకి రూ 1000 నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు.తాము కూటమి ప్రభుత్వంలో ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలు గ్రామాల రైతులు కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధేగులపాడు గ్రామంలో విషాదం



**చిప్పగిరి, మార్చి 09, (రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం దేగులపాడు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఎద్దుల బండి పైనుండి ప్రమాదవశాత్తు కిందపడి జూటూరు చిన్న నెట్టయ్య, వయస్సు 44 అనే రైతు మృతి చెందినట్లు చిప్పగిరి ఎస్ఐ సి.వి. నరసింహులు తెలిపారు,దేగులపాడు గ్రామానికి చెందిన జూటూరు చిన్న నెట్టయ్య ,తండ్రి: చిన్న అంజనేయ, ఆదివారం మార్చి 08 సాయంత్రం 6 గంటల సమయంలో తన పొలంలో కోసిన జొన్న సుప్పను తీసుకురావడానికి తన మనవడు రంగనాథ్ తో కలిసి ఎద్దుల బండి పై వెళ్లారు. పొలంలో సోప్పను బండి పైకి ఎక్కిస్తుండగా, ఎద్దులు ఒక్కసారిగా బెదిరి ముందుకు ఉరికాయి.ఈ క్రమంలో బండిపై ఉన్న నెట్టయ్య ప్రమాదవశాత్తు కింద పడిపోగా, ఎద్దుల బండి యొక్క ఎడమ చక్రం ఆయన ఎద భాగంపై నుండి వెళ్ళింది. దీనితో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలులోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మార్చి 09 తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో నెట్టయ్య మృతి చెందారు.మృతుడి భార్య జూటూరు దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిప్పగిరి ఎస్ఐ సి.వి. నరసింహులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురము కలెక్టరేట్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
గుత్తి కోట ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గుత్తి ఫోర్ట్ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.లి

**ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14, 15వ తేదీలైన శనివారం, ఆదివారంలలో రెండు రోజుల పాటు గుత్తి కోట ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, ఆయా శాఖల పరిధిలో వివిధ యాక్టివిటీలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొనేలా చూడాలని, ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా టూరిజం అధికారి జయకుమార్ బాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన ఉమామహేశ్వర నాయుడు




**కళ్యాణదుర్గం ఆధ్యాత్మికం, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఉమామహేశ్వర నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోమవారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు మండలం లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన హిమాంవలి, ముత్యాలు, సోమశేఖర ఆహ్వానం మేరకు ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంజాన్ మాసం ప్రేమ, సహనం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు.అనంతరం మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని, ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి తలారి సత్యప్ప,ఎంపీపీ సోమనాథ్ రెడ్డి, కైరేవు సర్పంచ్ గంగాధర, వలీ,రవికుమార్, చాంద్ బాషా, రోజావలీ, ఇబ్రహీం, విరుపాక్షి, టైలర్ వన్నూరు స్వామి, వీరాంజినేయులు, సుధాకర్,గంగాధర్, కొంగర తిమ్మప్ప, రవి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

## సమగ్రశిక్ష ఏపీసీ టి.శైలజ

**అనంతపురం ఎడ్యుకేషన్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురము జిల్లా లోని కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయా (కేజీబీవీ) ల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈనెల 12 నుంచి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఈ నోటిఫికేషన్ లో భాగంగా ప్రతి యొక్క కే.జీ.బి.వి నందు 6 వ తరగతికి 40 సీట్లు మరియు ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్ల చొప్పున అడ్మిషన్లు కల్పించడం కొరకు దరఖాస్తులు ఆహ్వానించడమైనది. అంతేకాకుండా 7,8,9,10 తరగతి వరకు మరియు ఇంటర్ రెండవ సంవత్సరంలో ప్రస్తుతం ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ 1 వరకు దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా స్వీకరించబడతాయి.ఆఫ్ లైన్ ద్వారా అందజేయు దరఖాస్తులు స్వీకరించబడవు. **https://apkgbv. apcf-ss.in** వెబ్ సైట్ ద్వారా అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణించబడతాయి. ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13 న విడుదల చేయ బడుతుంది. ఏప్రిల్ 13 నుండి 17 వరకు సంబంధిత కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయాలలో విద్యార్థినుల ధ్రువపత్రాలను పరిశీలించి తరగతుల వారిగా సీట్లు కేటాయించబడునని .టి.శైలజ, అదనపు పథక సమన్వయకర్త, సమగ్ర శిక్ష, అనంతపురము వారు తెలియజేసారు .

# బాలికలకు హెచ్.పి.వి టీకా

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్




**అనంతపురం కలెక్టరేట్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్.పి.వి టీకా వేయడానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

**టీకాపై అవగాహన కల్పించాలి**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హుమన్ పపిలోమా వైరస్ వ్యాక్సినేషన్ ను జిల్లాలోని 51 పిహెచ్సిలు, 25 యుపిహెచ్సిలు, 6 పిపి యూనిట్ల పరిధిలో వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 16,449 మంది 14 ఏళ్ల నుంచి 15 ఏళ్ల బాలికలను వ్యాక్సినేషన్ కోసం గుర్తించడం జరగగా, జిల్లాకు 0.5 ఎంఎల్ డోసులు 9 వేలు రావడం జరిగిందన్నారు. జిల్లాలోని 14 సంవత్సరాలు నిండిన 15 సంవత్సరాలలోపు బాలికలకు ఈ హెచ్.పి.వి టీకా వేసేలా చూడాలన్నారు. డిఆర్డిఏ, మెప్మా, ఐసిడిఎస్ పీడీలు వారి పరిధిలో జరిగే వివో సమావేశాల్లో టీకాపై అవగాహన కల్పించాలని, వ్యాక్సిన్ కు సంబంధించి పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించేలా చూడాలని, ఈ విషయమై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. హెచ్.పి.వి టీకా ఒక డోస్ 3,987 రూపాయలు కాగా, దానిని ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రతి ఏడాది 1,20,000 మందికి హెచ్.పి.వి వస్తోందని, ఇందులో 70 వేల నుంచి 80 వేల మంది చనిపోతున్నారన్నారు. సర్వైకల్ క్యాన్సర్ కు ఒక లక్ష పాపులేషన్ లో 42.82 శాతం మరణాలు జరుగుతున్నాయన్నారు. 14 ఏళ్ల పైబడి 15 ఏళ్లలోపు ఉన్న ప్రతి ఒక్క బాలికలు ఈ టీకా వేసుకొనేలా చూడాలన్నారు. వచ్చే బుధవారం 11వ తేదీన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదలవుతుందని, 3 నెలలపాటు ఈ కార్యక్రమంలో జరుగుతుందని, జిల్లాకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, ఎస్డీసిలు రామ్మోహన్, ఆనంద్, మల్లికార్జునుడు, పద్మావతి, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి డిఎంహెచ్వో శ్రీనివాస్ రెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఐఓ శశిభూషణ్ రెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**మహిళల పక్షపాతి సీఎం చంద్రబాబు**

**అంగన్వాడీ సమస్యలన్నీ పరిష్కరిస్తాం**

**మంత్రి సవిత భరోసా**

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**



**మడకశిర/శ్రీ సత్యసాయి జిల్లా, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
ఆడపిల్లలు ఈడ పిల్లలు కాదు... ఆడ పిల్లలని తల్లిదండ్రులు భావించొద్దు.. ఆడపిల్లలు అదృష్ట లక్ష్మిలు... ఇంటిని, సమాజాన్ని చక్కదిద్దడంలో మహిళలే కీలకం. అందుకే, సీఎం చంద్రబాబునాయుడు అన్నింటా మహిళలకు అగ్రతాంబూలం వేస్తున్నారు. ప్రతి కుటుంబం నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దేలా ప్రణాళికులు అమలు చేస్తున్నారు...' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. అంగన్వాడీల ఉద్యోగుల సమస్యలపై సీఎం చంద్రబాబుకు పూర్తి అవగాహన ఉందని, వారి సమస్యలన్నింటినీ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తారని భరోసా ఇచ్చారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిర నియోజక వర్గంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,తో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. టీడీపీ ప్రభుత్వాలు ఆది నుంచి మహిళా అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నాయన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సగం కల్పించారని, మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేసి మహిళ విద్యకు ప్రాముఖ్యతనిచ్చారని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు...మహిళలకు అన్నింటా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి, మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు. దీపం 1, దీపం 2, దీపం 3 పథకాలకు రూపకల్పన చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. మహిళల పేరు మీద పట్టాలు, ఇళ్ల నిర్మాణాలు కూడా సీఎం చంద్రబాబే ముందుగా చేపట్టారన్నారు. తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు రూపకల్పన చేసిన ఘనత కూడా సీఎం చంద్రబాబుదేనని, మహిళా పక్షపాతి ఆయనని మంత్రి సవిత కొనియాడారు.

**అంగన్వాడీలకు భరోసా... మంత్రి సవిత**

అంగన్వాడీ సిబ్బంది దేవతామూర్తులని మంత్రి సవిత కొనియాడారు. తల్లి, అత్తలకంటే ఉత్తమంగా గర్భిణులకు, బాలింతలకు సేవ చేస్తున్నారని అభినందించారు. అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై సీఎం చంద్రబాబుకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. వారి కోర్కెల సాధనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వారి సమస్యలను ఒక్కొక్కటిగా సీఎం చంద్రబాబు పరిష్కరిస్తూ వస్తున్నారని మంత్రి సవిత భరోసా ఇచ్చారు.

**కుప్పం కంటే మడకశిరకు చంద్రబాబు ప్రాధాన్యం**

సీఎం చంద్రబాబు నాయుడుకు తన సొంత నియోజక వర్గం కుప్పం కంటే మడకశిర నియోజకవర్గమంటే ఎక్కువ మక్కువని మంత్రి సవిత తెలిపారు. అందుకే, మరకశిర అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. ఇండియన్ డిజైన్స్ గార్మెంట్స్ పరిశ్రమతో రెండు వేల మందికి పైగా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మడకశిరను ప్రత్యేక డివిజన్ గా ఏర్పాటు చేశారన్నారు. మడకశిరకు రూ.254కోట్లతో సాగునీరు అందించనున్నామన్నారు. అనంతరం పలువురు మహిళా ఉద్యోగులను మంత్రి సవిత, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, సత్కరించారు. అంతకుముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సవిత పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు డ్వాక్రా సంఘాల మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్

మంగళవారం 10 మార్చి 2026

# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి

## ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ కర్నూలులో సీపీఐ సదస్సు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేపట్టిన దాడులను ఖండిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షత వహించారు.
సదస్సులో ప్రముఖ ఆర్థికసామాజిక విశ్లేషకులు డి. పాపారావు, ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు, కేఎల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బుడిగె జమిందార్ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడిపోయిందని విమర్శించారు. ఆ సంక్షోభాన్ని అధిగమించేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై టారిఫ్‌లు విధిస్తూ ప్రపంచ పోలీసులా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు.సార్వభౌమ దేశాల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ద్వారా అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. ప్రపంచంలో అత్యధిక చమురు నిల్వలు ఉన్న ఇరాన్, వెనిజులా వంటి దేశాలపై అమెరికా




ప్రభావం నిలుపుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటోందని వారు ఆరోపించారు.ఇరాన్‌పై దాడులు ప్రపంచవ్యాప్తంగా ఉద్రిక్తతలను పెంచుతున్నాయని, ఇరాన్ కూడా ప్రతిదాడులు చేస్తూ యుద్ధ వాతావరణాన్ని తీవ్రతరం చేస్తోందని తెలిపారు. ఈ పరిస్థితులు కొనసాగితే ఒకవైపు అమెరికా, నాటో దేశాలు మరోవైపు ఇరాన్, రష్యా, చైనా, ఉత్తర కొరియా వంటి దేశాలు తలపడే పరిస్థితులు ఏర్పడి మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
యుద్ధాల వల్ల అమాయక ప్రజలు, మహిళలు, పిల్లలు తీవ్రంగా నష్టపోతారని, ప్రపంచ శాంతి కోసం అన్ని



దేశాలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌ల విషయంలో భారత ప్రభుత్వం తలొగ్గడం బాధాకరమని విమర్శించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే. రామాంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఏఐకేఎస్ రాష్ట్ర కార్యదర్శి కే. జగన్నాథం, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య హక్కుల ఐక్యవేదిక జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న, జనవిజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మడకశిరలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**శ్రీ సత్యసాయి / మడకశిర టౌన్, మార్చి 09, ( రిపబ్లిక్ న్యూస్)**
మడకశిర నియోజకవర్గంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఉత్సాహభరితంగా, ఘనంగా జరిగింది. స్థానిక శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు మరియు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ వేడుకలకు వేలాది మంది మహిళలు, కార్యకర్తలు హాజరై ఉత్సాహాన్ని నింపారు.కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత ముఖ్య అతిథిగా హాజరై, మడకశిర నియోజకవర్గంలోని పలు డ్వాక్రా సంఘాలకు స్త్రీనిధి పథకం కింద రూ.375.15 కోట్ల చెక్కును అందజేశారు. అలాగే ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు 15 మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, వారికి చీర, సారె పెట్టి ఆశీర్వదించారు.మహిళా సంక్షేమానికి పెద్దపీట
ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అన్న ఎన్టీఆర్ నుండి నారా లోకేష్ వరకు మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ పలు పథకాలు అమలు




చేస్తున్నారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ, మహిళలు కుటుంబానికి, సమాజానికి ఆధారం అని, వారికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించడం తెలుగుదేశం పార్టీ వారసత్వమని గర్వంగా తెలిపారు. మహిళా సంక్షేమానికి ఎన్టీఆర్, చంద్రబాబు, లోకేష్ చేసిన కృషిని గుర్తుచేశారు.అమరావతి మహిళా రైతుల పోరాటంఅమరావతి మహిళా రైతుల దీక్షలు, పోరాటం, జగన్ పాలనలో మహిళలపై జరిగిన అన్యాయాలను ప్రస్తావిస్తూ, మహిళలను గౌరవించని నాయకులు భ్రష్టుపట్టిపోవడం ఖాయమని ఎం.ఎస్.రాజు



వ్యాఖ్యానించారు. మహిళల రక్షణ, సాధికారత, గౌరవం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు
కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నియోజకవర్గంలోని అన్ని మండలాల కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్, సీడీపీఓ, ఐసీడీఎస్ సిబ్బంది, డీఎంహెచ్ఓ, ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులపై విచారణ చేసి చట్టపరంగా న్యాయం చేస్తాం

**: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 65 ఫిర్యాదులు**
**బాధితుల సమస్యలను స్వయంగా విన్న ఎస్పీ**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
జిల్లాలో ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులను త్వరితగతిన పరిశీలించి చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆయన ఆదేశించారు.
సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి, ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.
వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ముఖ్యమైనవి ఇలా ఉన్నాయి.
బెంగళూరులోని డెలాయిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పామిడి ప్రాంతానికి చెందిన చింతల సోమశేఖర్ రూ.1 లక్ష తీసుకొని మోసం చేశాడని ఆదోని పట్టణానికి చెందిన నరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు.
తన భర్త రమేష్ గూడూరులో తన పేరిట ఉన్న ప్రైవేట్ పాఠశాలను ఆక్రమించుకునేందుకు తన సంతకాలను



ఫోర్జరీ చేశాడని, ఆస్తి మరియు చెక్ బౌన్స్ కేసులతో వేధిస్తున్నాడని కర్నూలుకు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు.
తన కళ్లకు సరిగా కనిపించకపోవడాన్ని ఆసరాగా తీసుకొని కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సూపర్‌వైజర్ రఘుబాబు తనను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పత్రాలపై ష్యూరిటీ సంతకాలు చేయించాడని, రూ.7 లక్షల రుణం చెల్లించలేదని ఫైనాన్స్ సంస్థ నుండి నోటీసులు వస్తున్నాయని ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు.
విద్యాంజలి పథకం కింద పాఠశాలలు, కళాశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్‌కు చెందిన సుజాత ఠాకూర్ రూ.40 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు బి.క్యాంపుకు చెందిన అహ్మమ్మద్ ఉన్నీషా ఫిర్యాదు చేశారు.
అలాగే కర్నూలు రాంప్రియ నగర్‌లో ఉన్న తన ప్లాట్‌ను



ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారపేటకు చెందిన శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు.
తన ఆరోగ్యం బాగోలేకపోయినా పెద్ద కుమారుడు పట్టించుకోవడం లేదని సి.బెళగల్ మండలం కంపాడు గ్రామానికి చెందిన యశోదమ్మ ఫిర్యాదు చేశారు.
తన భర్త గుండెపోటుతో మృతి చెందగా ఆయన పేరిట ఉన్న జీవిత బీమా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలానికి చెందిన సుగుణమ్మ ఫిర్యాదు చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్, సీఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిలో పాత విధానం మస్టర్ ని కొనసాగించాలనీ కోరుతూ

## గ్రీవెన్స్ లో ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, ఏపీఓ బి.జయంతి లకు వినతిపత్రం సమర్పించిన ఉపాధి హామీ శ్రామికులు

**పాములపాడు మార్చి 9 రిపబ్లిక్ న్యూస్:-**
ఉపాధి హామీ పనులను పాత పద్ధతి అయిన మస్టర్ గ్రూప్ ఫోటో విధానంలోనే కొనసాగించాలని జి రాం జీ చట్టంలో తీసుకువచ్చిన ఫేస్ రికగ్నైజేడ్ ఈకేవైసీ సిస్టమును తొలగించాలని కోరుతూ ప్రజాసంఘాలు సోషల్ వర్కర్ కలబడి.నాగరాజు, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కే.అంకన్న, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.స్వాములు ల ఆధ్వర్యంలో ఉపాధి హామీ శ్రామికులతో కలిసి సోమవారం గ్రీవెన్స్ లో ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, ఏపీవో-బి.జయంతి లకు వినతి పత్రం అందించి, నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు అధికారులకు విన్నవిస్తూ మండలంలో ఉపాధి హామీ పనులను చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. అయితే ఉపాధి హామీ కూలీల హాజరు విషయమై ఉపాధి శ్రామికులకు గతంలో ఏర్పాటు చేసిన అటెండెన్స్ గ్రూప్ ఫోటో మస్టర్ విధానం మెరుగ్గా ఉండేదని.ఇప్పుడు ప్రతి ఒక్కరికి ఫేస్ యాప్ ద్వారా తీసుకోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన ఆవేదన వ్యక్తం



చేశారు ఒక్కొక్కరికి దాదాపు పది నుంచి ఇరవై నిమిషాలు సమయం తీసుకుంటుందని గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్య తీవ్రంగా ఉండడంతో. కొంతమందికి అటెండెన్స్ కూలీలకు ఫేస్ యాప్ ద్వారా సర్వర్ ప్రాబ్లం వలన హాజరు పడకపోవడం వల్ల వేతనాలు అందుతాయో లేదో అని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు ఈ కేవైసీ సిస్టం ద్వారా ఫోటో మ్యాచింగ్ కాక ఉపాధి కూలీలు గంటల తరబడి ఫోటో స్కానింగ్ కోసం వేచి చూస్తున్నారన్నారు ఉదయం ఒక ఫోటో మధ్యాహ్నం వేల ఒక ఫోటో వస్తున్నాడంతో మండుటెండలలో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అంతేగాక ఉపాధి పని చేసే ప్రదేశాలు గ్రామాలకు ఐదారు కిలోమీటర్లు దూరంలో ఉండడంతో నెట్వర్క్ సమస్య సర్వర్ ప్రాబ్లం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు కావున పాత పద్ధతి అయిన గ్రూప్ ఫోటో మస్టర్ విధానాన్ని అలాగే కొనసాగించాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, ఏపీవో బి.జయంతి లు మాట్లాడుతూ ఈ విషయంపై ఉపాధి హామీ పీడీ కి. ఉపాధి కూలీలు కోరిన విధంగా సమస్యను ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు. ఉపాధి కూలీలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని శ్రామికులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఈసీ ఎండి.గౌస్, టిఏ లు ఫయాజ్ కిరణ్, శ్రీకాంత్, శ్రీధర్, పాములపాడు ఫీల్డ్ అసిస్టెంట్ జూపల్లి లింగస్వామి, ఎఫ్ఎ- శేఖర్, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# కె ఎస్ ఎన్ కళాశాల పీడీ మీద విచారణ వేగవంతం చేయాలి

**విద్యార్థినిలతో కలసి కలెక్టర్ ని కోరిన విద్యార్థి నాయకులు**
**విద్యార్థులకి న్యాయం జరగకపోతే ఉద్యమబాట పడతాం**
**విద్యార్థి నాయకులు నరేష్, చంద్రశేఖర్ యాదవ్**

**అనంతపురం ఎడ్యుకేషన్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
నగరంలోని కే ఎస్ ఎన్ మహిళా కళాశాలలో పనిచేస్తున్న వ్యాయామ అధ్యాపకుడు విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా, అనుచితంగా ప్రవర్తిస్తున్నాడని ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర నాయకులు నరేష్, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విద్యార్థినులతో కలసి జిల్లా కలెక్టర్ ఆనంద్ గారిని కలసి విద్యార్థుల సమస్యని తెలియజేసారు. ఈ విషయంపై గతంలో కూడా శాఖకి సంబందించిన ఆర్జెడికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు



తీసుకోలేదని, కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ కూడా విచారణ జరిపి న్యాయం చేస్తామని చెప్పారని అయితే విచారణ వేగవంతం కాలేదని తెలిపారు. సంబంధిత అధ్యాపకుడి ప్రవర్తన కారణంగా కళాశాలలో చదువుతున్న విద్యార్థినులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని,మహిళా విద్యాసంస్థలో ఇలాంటి ఘటనలు జరగడం చాలా ఆందోళనకరమని వారు అన్నారు.సంబంధిత వ్యాయామ అధ్యాపకుడిపై తక్షణ విచారణ జరిపి బాధిత విద్యార్థినులకు న్యాయం జరిగేలా శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోకపోతే విద్యార్థులు, విద్యార్థి సంఘాలు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని విద్యార్థి నాయకులు కలెక్టర్ కు తెలియజేసారు.కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పులి కార్తికేయ,లోకేష్, అభి రాయల్,రఫీ, శేఖర్, ఫయాజ్, మెహరాజ్ మరియు మహిళా విద్యార్థినిలు పాల్గొన్నారు

# స్మశాన సాధన యాత్రలో కలెక్టర్‌కు వినతి పత్రం

**స్మశాన వాటికలు ఆన్‌లైన్ చేయాలని డిమాండ్**
**దళిత, గిరిజన కాలనీలకు స్మశానాలు మంజూరు చేయాలి**
**సాకే హరి, చెరుకూరి గంగులయ్య నేతృత్వంలో 20 మంది బృందం పాల్గొనడం**

**శ్రీ సత్య సాయి / పుట్టపర్తి, మార్చి 09, (రిపబ్లిక్ న్యూస్)**
శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం స్మశాన సాధన యాత్రలో భాగంగా డివిఎంసి సభ్యులు, హెచ్ ఆర్ సి సి ఐ జిల్లా చైర్మన్ చెరుకూరి గంగులయ్య రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సాకే హరి తో కలిసి కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రంలో జిల్లాలోని అన్ని మండలాలలో ఇప్పటికే గుర్తించిన, వాడుకలో ఉన్న స్మశాన వాటికలను ఆన్‌లైన్ చేయాలని, ఆన్‌లైన్ చేస్తే దురాక్రమణలకు గురికాకుండా రక్షణ లభిస్తుందని వివరించారు. ముఖ్యంగా స్మశానాలు లేని దళిత,



గిరిజన కాలనీలకు త్వరగా స్మశానాలు మంజూరు చేయాలని కలెక్టర్ ని కోరారు. చెన్నే కొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామంలోని ఎస్సీ మాల కులానికి చెందిన స్మశాన వాటిక దురాక్రమణకు గురైందని, దాదాపు మూడు సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చొరవ చూపాలని విన్నవించారు.కలెక్టర్ వినతిని సానుకూలంగా విని, అనుకూలంగా స్పందించి ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు సాకే హరి, డివిఎంసి మరియు హెచ్ ఆర్ సి సి ఐ చైర్మన్ చెరుకూరి గంగులయ్యతో పాటు స్మశాన వాటిక సాధన యాత్ర 20 మంది బృందం, దంపెట్ట కొండయ్య, గొల్లపల్లి నాగేంద్ర, ఎంపీటీసీ ఎర్రిస్వామి, మోత్కుపల్లి కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలి

**అనంతపురం కార్పొరేషన్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
కమీషనర్ శ్రీజస్వంత రావు గారి ఆదేశాలను అనుసరించి, నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించేందుకు అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికరమని దృష్టిలో ఉంచుకుని, నగరంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు.ఈ క్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు మరియు శానిటేషన్ సెక్రటరీలను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్, విద్యుత్ నగర్ వ్యాపార




సముదాయాలలో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ ప్రదేశాలలో దుకాణాలు, వ్యాపార సంస్థలు, హోటళ్లు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా సుమారు 45 కిలోల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యాపారులకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రూ. 12,500 జరిమానా విధించడం జరిగింది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించి వాటిని మురికి కాలువలలో వేయడం వల్ల కాలువలు మూసుకుపోయి, పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీనివల్ల నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతికూల ప్రభావం పడుతోంది.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు, మానవ ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది. అందువల్ల ప్రజలు, వ్యాపారులు మరియు స్ట్రీట్ వెండర్లు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని కమీషనర్ గారు సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ చర్యలకు నగర ప్రజలందరూ సహకరించి, స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన నగర నిర్మాణానికి తోడ్పడాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో నరసింహులు, ఎం.హెచ్.ఓ, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు విజయ్ కుమార్, గోపాల్, నాగరాజు, మురళి మరియు శానిటేషన్ సెక్రటరీలు వైష్ణవి, ఇస్మాయిల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు




**గుత్తి మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్(** గుత్తి పట్టణంలో శాంతి ప్రియ హాస్పిటల్లో మహిళా దినోత్సవం సందర్భంగా పెన్షనర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యంలో డాక్టర్ శాంతి ప్రియ, శకుంతలమ్మ, వెంకట సుబ్బమ్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు. ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటారు అని కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి ప్రియ ఆసుపత్రి సిబ్బంది,పెన్షన ర్స్ అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, కోశాధికారి జెన్నే కుల్లాయిబాబు, విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆహ్వాన పత్రిక

**మల్లాపూర్ మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో కోటిలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల పదమూడున ప్రారంభం కానున్న స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం బీజేపీ నాయకులు డాక్టర్ రఘును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. సానుకూలంగా స్పందించిన డా. రఘు ఆలయ అభివృద్ధి కోసం రూ. పది వేల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ చిట్యాల శ్రీధర్, కోశాధికారి దూలూరి ప్రభాకర్ రెడ్డి, దండవేని నర్సయ్య, విడిసి చైర్మన్ వంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండలంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు విస్తృత పర్యటన

**మల్లాపూర్ మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**



మల్లాపూర్ మండలం కేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో ఎనభై మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అలాగే మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఇరవై ఐదు మంది లబ్ధిదారులకు పది లక్షల పదిహేడు వేల రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. మండలంలోని వెంకట్రావుపేట్, మల్లాపూర్ మండల కేంద్రం, పాతదాంరాజ్ పల్లి, వాల్గొండ మరియు మొగిలిపేట గ్రామాలలో నూతన మహిళా సమైక్య భవనాల నిర్మాణం కోసం కొత్త దాంరాజ్ పల్లి గ్రామం లోని పాఠశాలలో వంటగది నిర్మాణం కోసం భూమి పూజ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. అనంతరం వాల్గొండ, వాల్గొండ తండా, గొర్రెపల్లి సర్పంచులు, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాలో వున్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫోటోగ్రాఫర్ కు ఆర్థిక సాయం



**అనంతపురం క్రైమ్, మార్చి 09,(రిపబ్లిక్ న్యూస్):**
గత గురువారం తాడిపత్రిలో శుభకార్యానికి వెళ్లి ఫోటోషూట్ ముగించుకుని అనంతపురానికి తిరిగి వస్తుండగా కొర్రపాడు వద్ద జరిగిన ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ సాయి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సహాయంతో అనంతపురం లోని కావేటి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ సాయి బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు వద్ద గత గురువారం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు. తలకు బలమైన గాయమవడంతో తలకు కుట్లు వేశారు. ప్రమాదంలో ఎడమ దవడ కొద్దిగా పక్కకు జరగడం వల్ల సర్జరీ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అనంతపురం జిల్లా డాగురె ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి మెరుగైన వైద్యం కోసం 1,30,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నాడు.

## ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

### అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన

**గుత్తి మార్చి 09 రిపబ్లిక్ న్యూస్ )**



గుత్తి మండలం తహసిల్దార్ కార్యాలయం యందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు గుత్తి ఉప తాహసిల్దార్ సూర్యనారాయణ కి వినతి పత్రం అందజేత అఖిల భారత రైతు కూలీ సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు అద్య గృహంలో ఉంటూ అద్దె కట్టలేక ఇబ్బంది పడుతున్న నిరుపేద ప్రజలకు ఇచ్చిన అర్జీలు వెంటనే ఆన్లైన్ చేసి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామాంజనేయులు గుత్తి మండల కమిటీ ధనుంజయ, నజీర్ హరి ప్రసాద్ రామాంజనేయులు మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు దస్తగి రమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు

# టీటీడీ కి వస్తున్న ట్యాంకర్ బోల్తా..

- 21 వేల లీటర్ల నెయ్యి హాంఫట్..
- స్థానికులకు పండగే పండుగ..
- పోలీసులు అక్కడికి చేరుకునే లోపే నెయ్యి మాయం..




**ఏపీ బ్యూరో, మార్చి 09 - (రిపబ్లిక్ న్యూస్) - మదనపల్లి :-** ఏమి మనుషులో ఏమో. మనుషుల ప్రాణాలు పోతున్న పోయే ప్రాణాన్ని రక్షించకుండా దొరికిన వాటికి ఎగబడుతున్న తీరు చూస్తుంటే సమాజం ఎంత దారుణమైన స్థితికి చేరుకుందో దీన్ని బట్టి చూస్తే అర్థం చేసుకోవచ్చు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన దేవదేవుడు కలియుగ వైకుంఠ నాథుడు వెంకటేశ్వర స్వామి వారికి తరలిస్తున్న ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడితే అందులో ఉన్న నెయ్యి కోసం స్థానిక ప్రజలు ఎగబడ్డారు. ఆఖరికి మొత్తం ఖాళీ చేశారు. విషయానికొస్తే కడప జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్తున్న నెయ్యి ట్యాంకర్ బోల్తా పడటంతో స్థానికులు ఎగబడ్డారు. బిందెలు, బకెట్లు, బాటిల్లు, డ్రమ్ములతో ట్యాంకర్‌లోని నెయ్యిని తోడేసి తీసుకెళ్లారు. దాదాపు 21 వేల లీటర్ల నెయ్యిలో 500 లీటర్లు మాత్రమే మిగిల్చారు. పోలీసులు చేరుకునేలోపు ఎక్కువ భాగం నెయ్యి తీసుకెళ్లడంతో భారీ నష్టం వాటిల్లిందని పోలీసులు తెలిపారు. పెట్రోల్ ట్యాంకులు, ఆయిల్ ట్యాంకులు బోల్తా పడినప్పుడు సర్వసాధారణంగా అక్కడ ఉన్న స్థానికులు అందులోని చమురును బిందెలలో పట్టుకొని వెళ్లిన ఇన్సిడెంట్స్ చాలాసార్లు జరిగాయి. అయితే ఈసారి ఏకంగా తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లే నెయ్యి ట్యాంకర్ బోల్తా పడటంతో స్థానికులు ఎగబడ్డారు. అందులో ఉన్న నెయ్యి అంతా ఖాళీ చేశారు. కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గంలోని కొండాపురం మండల కేంద్రమైన చిత్రావతి వంతెన వద్ద తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లే ట్యాంకర్ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ఉన్న నెయ్యింత కింద పడుతూ ఉండడంతో స్థానికులు హాలో అక్కడికి చేరుకుని ఆ నెయ్యి ట్యాంకర్ వద్దకు ఎగబడి వచ్చారు. బిందెలు, బకెట్లు, చెంబులు, వాటర్ బాటిల్లు తీసుకొచ్చి లూటీ చేశారు. కొంత మందయితే ఏకంగా డ్రమ్ములతో నెయ్యిని తోడేశారు. ఏ వస్తువు అందితే దానితో నెయ్యిని తీసుకువెళ్లిపోవడంతో ట్యాంకర్ ఖాళీ అయింది. ఈలోపు స్పందించిన పోలీసులు అక్కడకు చేరుకొని వారిని నియంత్రించారు. అయితే ఈలోపే జరగాల్సిన నష్టమంతా జరిగిపోయింది. పూణే నుంచి తిరుమల తిరుపతి దేవస్థానానికి వస్తూ చిత్రావతి వంతెన సమీపంలో బోల్తా పడింది. స్థానికులు ట్యాంకర్‌లోని దాదాపు 21 వేల లీటర్ల నెయ్యిని తోడేశారు. చివరకు అందులో 500 లీటర్లు మాత్రమే మిగిల్చారు..

# ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తం..!

### ఓట్లు తొలగించకుండా జాగ్రత్త వహించండి.. సజ్జల రామకృష్ణారెడ్డి

**ఏపీ బ్యూరో, మార్చి 09 - (రిపబ్లిక్ న్యూస్) - మదనపల్లి :-** తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కీలక సూచనలు చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడా పార్టీకి చెందిన ఓట్లు తొలగించబడకుండా ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైతే టాస్క్‌ఫోర్స్‌లా ఏర్పడి పని చేయాలని ఆయన సూచించారు. ఈ ప్రక్రియలో పార్టీ బూత్ కమిటీల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మన పార్టీ సానుభూతిపరుల ఓట్లు అక్రమంగా తొలగించకుండా ప్రతి స్థాయిలో పర్యవేక్షణ ఉండాలన్నారు. తెలంగాణలో ఇంటింటి సర్వే జరుగుతున్న నేపథ్యంలో, ఇక్కడ కూడా



సచివాలయ సిబ్బంది ఓటర్ల జాబితా సవరణ పనులు ప్రారంభించినట్లు సమాచారం ఉందని సజ్జల తెలిపారు. అందువల్ల మరింత అప్రమత్తంగా వ్యవహరించి పార్టీ ఓటర్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలు మరియు పార్టీ శ్రేణులను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్న తీరుపై మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ముందుగానే వ్యూహాత్మకంగా పనిచేయాలని సూచించారు. ఓటర్లను పోలింగ్ కేంద్రాల వరకు తీసుకువెళ్లడం, పార్టీకి చెందిన ఓట్లు తొలగించకుండా కాపాడుకోవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు తప్పకుండా వస్తుందని చెప్పారు. ప్రస్తుతం పార్టీకి సుమారు 16 లక్షల మంది నెట్‌వర్క్ ఏర్పాటయ్యిందని, పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు..

# ఒకే భవనానికి ఇద్దరు నేతల భూమిపూజ

### ప్రొటోకాల్ రగడ చోద్యం చూస్తున్న అధికారులు

**మల్లాపూర్ మార్చి 9 (రిపబ్లిక్ న్యూస్)**
ఈనెల ఆరవ తేదీన మల్లాపూర్ మండల కేంద్రంలో ఏవో ఆఫీస్ బిల్డింగ్ పక్కన ఈజీఎస్ నిధులు యాభై లక్షలతో నూతనంగా నిర్మించనున్న ఐదు మహిళ సంఘాల బిల్డింగులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మండల స్థాయి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ప్రజలు, మహిళల నుండి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక నేడు ఎమ్మెల్యే భూమిపూజ చేసిన చోట కాకుండా పక్కన గల ఎంఈఓ ఆఫీస్ దగ్గర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు మళ్లీ అదే భవనాలకు భూమి పూజ చేయడం సిగ్గుచేటు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్ ప్రోటోకాల్ ప్రకారం బిల్డింగుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేస్తే, ఎలాంటి ప్రోటోకాల్ లేని జువ్వాడి నర్సింగరావు ఎలా భూమి



ఈ నెల ఆరవ తేదీన మహిళా సంఘాల భవనాలకు శంకుస్థాపన చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

పూజ చేస్తారో... పాల్గొన్న అధికారులే ప్రజలకు జవాబు చెప్పాలని, అధికారులు ప్రోటోకాల్ విస్మరించి కాంగ్రెస్ నేతల కార్యక్రమాలకు అధికారికంగా పాల్గొనడంతో



ఈరోజు అవే పనులకు తిరిగి శంకుస్థాపన చేసిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

పాటు అన్ని వారై వ్యవహరించడం సరికాదని, ఇట్టి విషయంపై ఎమ్మెల్యేకి తెలుపగా, దీనిపై జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనునట్లు తెలిపారు. ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టమచ్చినట్టు ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంతటి పోరాటమైన చేయడానికి సిద్ధంగా ఉన్నమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రాఘవపేట సర్పంచ్ తోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ల పెంపు పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**గుత్తి మార్చి 09 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుత్తి పట్టణంలోని గాంధీ సర్కిల్ గ్యాస్ సిలిండర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది
వంట గ్యాస్ సిలిండర్ పైన రూ.60లు, వాణిజ్య సిలిండర్కు రూ.115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిపిఎం గుత్తి మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది.
ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి. నిర్మల మాట్లాడుతూ
ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారింది. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే




నిత్యవసర సరుకుల ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంటగ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ. చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుంది. నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతాయని దీనివల్ల ప్రజలకు తీవ్రంగా ఇబ్బందులు పడతారని అన్నారు. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరుతున్నాం.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రైతు సంఘం మండల కార్యదర్శి రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్ అధ్యక్షుడు చందు మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రేవతి జయమ్మ ఊర్మిళ రాము సీన నాగరత్నమ్మ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

**మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా



ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా–ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## చమురు ధరలతో మార్కెట్లు కుదేలు

### రూపాయి విలువ పడడంతె దేశీయ మార్కెట్లపై ప్రభావం

**న్యూఢిల్లీ,మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది. చాలా రోజుల తర్వాత సెన్సెక్స్ 70,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2037 పాయింట్ల నష్టంతో 76,881 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. 2.5 శాతానికి పైగా పడిపోయింది. ప్రస్తుతం 624 పాయింట్ల నష్టంతో 23,826 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో ఎమ్‌సీఎక్స్ ఇండియా, కోల్ ఇండియా మొదలైన షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో ఉన్నాయి . ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనో మిండా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీఐ, హిందుస్థాన్ పెట్రో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1587 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2280 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.32గా ఉంది.

## ఆర్థిక అనిశ్చితితో తగ్గుతున్న పసిడిధరలు

### బంగారం, వెండిపై స్వల్పంగా తగ్గుదల

**న్యూఢిల్లీ,మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
గత కొద్ది రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు సోమవారం మరింత కిందకు వచ్చాయి. అంతర్జాతీయంగా అనిశ్చితి నెలకొన్నప్పటికీ బంగారం, వెండి ధరలు మాత్రం పడిపోతుండడం నిపుణులకు ఆశ్చర్యం కలిగిస్తోంది. సోమవారం వెండి కేజీకి రూ.5 వేల మేర తగ్గింది. మరోవైపు బంగారం ధర కూడా భారీగా తగ్గింది. సోమవారంఉదయం 10:30 గంటల సమయంలో హైదారాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,61,680కు చేరుకుంది. నిన్నటి ధరతో పోల్చుకుంటే దాదాపు రూ.1960 మేర తగ్గుదల నమోదు చేసింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,200 దగ్గర ఉంది. ముందటి రోజు ధరతో పోల్చుకుంటే రూ.1800 మేర తగ్గింది. మరోవైపు వెండి కూడా భారీ తగ్గుదల నమోదు చేసింది. బుధవారం కిలోకు రూ.5 వేల మేర తగ్గింది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.80 లక్షలుగా ఉంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర ప్రస్తుతం రూ.2.90 లక్షలుగా ఉంది. గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడు మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

---------

## తిరుపతి జిల్లాలో విషాద ఘటన

### కరెంట్ తీగలకు రెండు ఏనుగులు బలి



**తిరుపతి,మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.:** జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రావారి పాలెం మండలంలోని నెరబైలు అడవికి సమీపంలో వేటగాళ్లు వేసిన కరెంట్ ఉచ్చులో చిక్కి రెండు ఏనుగులు మృతిచెందాయి. ఈ ఘటన సోమవారం ఉదయం వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రావారి పాలెం మండలం నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లె ప్రాంతంలో వేటగాళ్లు అక్రమంగా కరెంట్ ఉచ్చులు వేశారు. అడవిలో నుంచి మేత కోసం పొలాల వైపు వచ్చిన రెండు గజరాజులు ఆ కరెంట్ ఉచ్చులో చిక్కి తీవ్ర షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలుస్తోంది. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. వేటగాళ్లు ఉద్దేశపూర్వకంగా కరెంట్ ఉచ్చు పెట్టడం వల్లనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని అటవీ శాఖ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనకు కారణమైన వేటగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.

## వెలుగులోకి సింథటిక్ డ్రగ్స్

### ఈగిల్ ఫోర్స్ దాడుల్లో వెలుగులోకి సంచలన విషయాలు

**హైదాబాద్,మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
తెలంగాణలో భారీ సింథటిక్ డ్రగ్స్ రాకెట్‌ను పోలీసులు వెలుగులోకి తెచ్చారు. షాద్‌నగర్‌లో రహస్యంగా మెఫెడ్రోన్ డ్రగ్ తయారీ చేస్తున్న గ్యాంగ్ కార్యకలాపాలను ఈగిల్ ఫోర్స్ దర్యాప్తులో గుర్తించారు. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడటంతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. దర్యాప్తులో భాగంగా ఎస్సార్ ఇన్నోవేషన్స్ అనే సంస్థ ద్వారా డ్రగ్స్ తయారీలో ఉపయోగించే నిషేధిత రసాయనాలను సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. ముఖ్యంగా మెఫెడ్రోన్ తయారీలో
ఉపయోగించే 2 బ్రోమో–4 మెథైల్ ప్రోపియోఫీనోన్ అనే రసాయనంతో పాటు, క్లోఫెడ్రోన్ తయారీలో ఉపయోగించే 3 క్లోరో–1 ఫెనైల్–1 ప్రోపనోన్ అనే కెమికల్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు తెలిపారు.
ఈ వ్యవహారంలో ఎస్సార్ ఇన్నోవేషన్స్ డైరెక్టర్ షేక్ రఫీ కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఇండియా మార్ట్ ద్వారా రాజస్థాన్‌కు చెందిన నిందితులకు ఈ





రసాయనాలను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. రాజస్థాన్‌కు చెందిన గ్యాంగ్ మూడు విడతల్లో దాదాపు 300 కిలోల రసాయనాలను కొనుగోలు చేసినట్లు సమాచారం. నిందితులు తప్పుడు కంపెనీ పేర్లతో కెమికల్స్ కొనుగోలు చేసి షాద్‌నగర్‌లో అ÷–దదె గదిని తీసుకుని అక్కడే డ్రగ్స్ తయారీ చేస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. తయారు చేసిన డ్రగ్స్‌ను తిరిగి రాజస్థాన్‌కు తరలించి విక్రయిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ గ్యాంగ్‌కు రాజస్థాన్‌కు చెందిన గిరీష్ థాపర్ అలియాస్ వీరేంద్ర స్వామి నాయకత్వం వహిస్తున్నాడు. నకిలీ పేర్లతో వ్యవహరిస్తూ డ్రగ్స్ తయారీకి అవసరమైన ముడి సరుకును సేకరించినట్లు పోలీసులు గుర్తించారు. గ్యాంగ్‌లో మనీష్ బిష్ణోయి, మనోజ్ మాథూర్, శిశుపాల్, సుమిత్, రాజు కీలక పాత్ర పోషించినట్టు తెలిసింది. ఈ కెమికల్స్ సరఫరాకు సంబంధించి లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. ఈగిల్ పోలీసుల సమాచారంతో రాజస్థాన్ పోలీసులు వీరేంద్ర స్వామి, మనీష్ బిష్ణోయిని అదుపులోకి తీసుకున్నారు. వారి విచారణలో షాద్‌నగర్‌లో నడుస్తున్న డ్రగ్ ల్యాబ్ విషయం బయటపడింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నార్కోటిక్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కేసు నమోదు చేశారు. పోలీసులు మరికొంతమంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.

## అమెరికా, ఇజ్రాయెల్‌తో మోదీ రాజీపడ్డారు

**కుట్ర బయటపడుతుందనే వెనుకడుగు**
**దేశ ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది**
**సంక్షోభంతో చమురు ధరల పెరుగే అవకాశం**
**కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**
**పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు డిమాండ్**

**న్యూఢిల్లీ,మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
భారత ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చించడానికి కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదని ఆరోపించారు. పశ్చిమాసియా సంక్షోభం గురించి పార్లమెంట్‌లో చర్చ జరిగితే ప్రధాని మోదీ అమెరికా, ఇజ్రాయెల్‌కు ఎలా రాజీ పడ్డారో బయటపడుతుందని అన్నారు. పశ్చిమాసియాలో పరిస్థితులు దేశ ప్రజలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. అలాగే అక్కడి సంక్షోభం చమురు ధరల పెరుగుదలకు దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. "పశ్చిమాసియా సంక్షోభం భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద నష్టాన్ని కలిగిస్తుంది. స్టాక్ మార్కెట్లలో ఏం జరుగుతుందో మీరు చూశారు. ప్రధాని మోదీ అమెరికా ట్రేడ్ డీల్‌పై సంతకం చేశారు. దీంతో దేశం దెబ్బ తినబోతోంది. అలాగే పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చించడంలో వారికి ఏ సమస్య ఉంది? ఆ తర్వాత మనం ఇతర అంశాలపై చర్చ జరపవచ్చు. పశ్చిమాసియా మన దేశానికి ముఖ్యం కాదా? ఇంధన ధరలు, ఆర్థిక విధ్వంసం మనకు ముఖ్యమైన చర్చనీయాంశాలు కావా? అవే మనకు ప్రజా సమస్యలు" అని రాహుల్ గాంధీ అన్నారు. పశ్చిమాసియా సంక్షోభాన్ని తాము ముఖ్యమైనదిగా భావిస్తున్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకే ఆ అంశంపై చర్చను కోరుతున్నామని అన్నారు. "కానీ కేంద్ర సర్కార్



పశ్చిమాసియా సంక్షోభం గురించి చర్చ జరిపేందుకు ఇష్టపడడం లేదు. ఎందుకంటే ఆ అంశంపై చర్చ జరిపితే ఇతర విషయాలు బయటకు వస్తాయి. ప్రధాని మోదీ వైఖరి బయటపడుతుంది. మోదీ ఎలా రాజీ పడ్డారు? ఆయనను ఎలా బ్లాక్ మెయిల్ చేస్తున్నారు? వంటి విషయాలు తెలుస్తాయి. అందుకే పార్లమెంట్‌లో పశ్చిమాసియా సంక్షోభంపై చర్చకు కేంద్రం ఇష్టపడడం లేదు. చర్చకు డిమాండ్ చేస్తున్న సమయంలో ప్రధాని మోదీ పార్లమెంట్ నుంచి ఎలా పారిపోయారో మీరు చూశారు. ఒకవేళ పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరిగితే ప్రధాని మోదీ పార్లమెంట్‌కు రాలేరు" అని రాహుల్ వ్యాఖ్యానించారు. అలాగే వీబీ జీ రామ్ జీ అమలు నేపథ్యంలో కేంద్ర సర్కార్‌పై కాంగ్రెస్ మండిపడింది. ఈ పథకం వివరాలు ఇంకా రూపొందుతున్నాయని, ఇది మోదీ ప్రభుత్వ వేగవంతమైన విధానానికి సరైన ఉదాహరణ అని పేర్కొంది. 'మొదట ప్రకటించండి, తరువాత ఆలోచించండి' అనే విధానాన్ని కేంద్రం అనుసరిస్తోందని మండిపడింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. "2025 డిసెంబరులో కేవలం రెండు రోజుల్లోనే మోదీ ప్రభుత్వం లోక్‌సభ, రాజ్యసభలో ఎంజీనరేగా రద్దును బుల్డోజ్ చేసింది. రాష్ట్రాలతో ఎటువంటి సంప్రదింపులు జరపలేదు. సంబంధిత స్టాండింగ్ కమిటీ ద్వారా ఎటువంటి పరిశీలన జరగలేదు. 2026 ఏప్రిల్ 1నుంచి కొత్త చట్టం అమలు కానుంది. దీని అమలుకు ముందుగా జరగాల్సిన సంప్రదింపులు ఇప్పుడు జరుగుతున్నాయి. వివరాలు ఇంకా రూపొందుతున్నాయి" అని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమాసియా ఘర్షణల వేళ రాజ్యసభలో సోమవారం కీలక ప్రకటన చేశారు కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్. పశ్చిమాసియాలోని పరిణామాలు అందరికీ ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. వాటిపై ఎప్పటికప్పుడు ప్రధాని మోదీ సమీక్ష జరుపుతున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితులకు చర్చలు, దౌత్యపరమైన చర్యలే పరిష్కారమని అభిప్రాయపడ్డారు. పశ్చిమాసియా ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం, భద్రతపై తమ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. భారత వినియోగదారులపై భారం పడకుండా, చమురు లభ్యత, ధరలను నియంత్రించేందుకు దౌత్య పరంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. అలాగే పశ్చిమాసియాలో చిక్కుకున్న భారతీయులను వెనక్కి రప్పించేందుకు భారత్ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న సుమారు కోటి మంది భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టినట్టు వివరించారు. కాగా, పశ్చిమాసియా సంక్షోభం పార్లమెంట్ ఉభయ సభలను సోమవారం కుదిపేసింది. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు రాజ్యసభ, లోక్‌సభలో నిరసనలు చేపట్టాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు మంగళవారానికి వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతృత్వంలోని విపక్షాలు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్నాయని బీజేపీ ఎంపీలు ఆరోపించారు.

## జనసేన సభ్యుత్వ నమోదుతో...
# రూ.5 లక్షల ప్రమాద బీమా

**జనసేన సభ్యత్వానికి యువతలో అపూర్వస్పందన - మారాసు గురుబాబు**




**నంద్యాలమార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
నంద్యాల జనసేన ఉద్యమి సభ్యత్వ కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభమైందని నంద్యాల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు మారాసు గురుబాబు తెలిపారు నియోజకవర్గంలో జనసేన పార్టీ నియమించిన సాధక్ లు నంద్యాల జిల్లా జనసేన పార్టీ పరిశీలకుడు కిలారి రోశయ్య, నంద్యాల జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు,దండు మురళి కృష్ణ ,నాయకులతో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు,అనంతరం నంద్యాల జిల్లా పరిశీలకుడు కిలారి రోశయ్య మాట్లాడుతూ కొత్తతరం యువకులను నాయకులుగా తయారు చేయటానికి జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ సభ్యత్వ రుసుమును రూ.400కు తగ్గించారని, సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. పార్టీలో సభ్యులుగా చేర్చుకోవడంతో పాటు వాళ్ళ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఈ మహత్తర బీమా సౌకర్యం కల్పించడం పవన్ కళ్యాణ్ ముందు చూపుకు నిదర్శనమన్నారు, జనసేన పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలోని అన్ని మండలంలో ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన సాధక్ లు,నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతారన్నారు. ఆసక్తిగల వారంతా వాలంటీర్లను సంప్రదించి సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, ఈ అవకాశాన్ని నంద్యాల నియోజకవర్గంలోని అన్ని మండలంలోని జనసేన అభిమానులు, జనసైనికులు, యువకులు, వీర మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, జనసేన సభ్యత్వానికి యువతలో అపూర్వ స్పందన వస్తుందన్నారు జనసేన పార్టీ నెలకొల్పిన రాజకీయ విప్లవంలో యువత భాగం కావడం సంతోషకరమని మారాజు గురు బాబు పేర్కొన్నారు అనంతరం ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా పార్లమెంట్ పరిశీలకుడు కిలారి రోశయ్య, ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు, నంద్యాల జనసేన పార్టీ నాయకులు భవనాసి వాసు ,నాగి వెంకటేశ్వర్లు దండు మురళీకృష్ణ, తదితర జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని సాధక్ సభ్యత్వలను కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు.

## దళితులకు అన్యాయం చేస్తే ఉద్యమిస్తాం



**మహానంది, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం గాజులపల్లెలో సుమారు 83 మంది డప్పు, చర్మ కారుల పింఛన్‌దారులకు నోటీసులు ఇవ్వడం దారుణమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కోలా కళ్యాణ్, దర్గయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులతో కలిసి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఏవో శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యపై చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నరసింహులు, వెంకట సుబ్బయ్య, రవికృష్ణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకతాయికి నాలుగు రోజుల జైలు శిక్ష



**మహానంది, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్)** మద్యం మత్తులో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న బొల్లవరం గ్రామానికి చెందిన అద్దంకి వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎస్సై రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలతో పాటు సచివాలయం వద్ద అసభ్యంగా ప్రవర్తించేవాడన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా
# డాక్టరేట్ అందుకున్న బొమ్మి హారిక.




**ఓబులవారిపల్లి మార్చి 9 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గం, మండల కేంద్రం ఓబులవారిపల్లి ప్రభుత్వపాలిటెక్నిక్ కాలేజీలో లెక్చరర్ గా పనిచేస్తున్న బొమ్మి హారిక గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా డాక్టర్ పురస్కారం అందుకున్నారు, మహిళా దినోత్సవ సందర్భంగా ఆమె ఈ డాక్టరేట్ అందుకోవడం జరిగింది,కంప్యూటర్ సైన్స్ విభాగములో అనాలసిస్ వెబ్ యూసెజ్ మైనింగ్ జేసెస్ ఆన్ వెబ్ లాక్ డేటా సిద్ధాంతం అనే అంశం పై ప్రొఫెసర్ సుధా పర్యవేక్షణలో జాతీయ, అంతర్జాతీయ, షతులను సమర్పించినందుకుగాను మహిళా దినోత్సవం సందర్భంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్నాత కోత్సవంలో ముఖ్య అతిధిగ పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బొమ్మి హారిక డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె సహోద్యోగులు అయిన లెక్చరర్స్ మాట్లాడుతూ ఆమె పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఒక దృఢ సంకల్పంతో క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఆమె శ్రమించారని ఆమె పట్టుదలకు కృషి కి మంచి గౌరవం దక్కిందని వారు హర్షం వ్యక్తం చేశారు, పాలిటెక్నిక్ కళాశాల తరఫున డాక్టరేట్ పురస్కారం అందుకోవడం మాకెంతో గౌరవాన్ని తెచ్చిందని లెక్చరర్లు ఆమెను కొనియాడారు. అనంతరం విద్యార్థులు ఆమెకి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సైంటిస్ట్ శశికళ సింహ, వైఫ్ ఛాన్స్ లల్,ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు బొమ్మి హారిక స్వగ్రామం ఓబులవారిపల్లి లోని పుటికువారిపల్లి గ్రామం తండ్రి లేట్ బొమ్మి సుబ్బయ్య రైల్వే బుకింగ్ ఆఫీసర్ తల్లి చిట్టమ్మ గృహిణి ఆమెకు తమ్ముడు అక్క ఉన్నారు, ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు పలువురు స్నేహితులు బంధువులు పాల్గొన్నారు.

# వలసల నివారణకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు

**ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ సెమినార్‌లో "గ్రీన్ ఆనియన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్"పై ప్రజెంటేషన్ -జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచుతూ వలసలను తగ్గించేందుకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు.
విశాఖపట్నంలోని (ఏఐ) గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నీతి ఆయోగ్ నిర్వహించిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ & బ్లాక్స్ ప్రోగ్రామ్ ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా "గ్రీన్ ఆనియన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్" అనే అంశంపై జిల్లా కలెక్టర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.
సెమినార్‌లో కలెక్టర్ మాట్లాడుతూ చిప్పగిరి, మద్దికెర, హోళగుంద వంటి ఆకాంక్షాత్మక మండలాల్లో వ్యవసాయం ఎక్కువగా వర్షాధారంపై ఆధారపడి ఉందని తెలిపారు. దీని వల్ల గ్రామీణ ప్రజలు జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.
ఈ సమస్యను అధిగమించడానికి మరియు గ్రామీణ ఉపాధిని సృష్టిస్తూ వలసలను అరికట్టేందుకు హోళగుంద మండలంలో ఉల్లిపాయకు సంబంధించిన గ్రీన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్ అనే చిన్న తరహా పరిశ్రమను ఏర్పాటు చేసినట్లు వివరించారు.
ఈ యూనిట్ ద్వారా వ్యవస్థాపకునికి ఆదాయం పెరగడంతో పాటు ఆరుగురికి ప్రత్యక్ష ఉపాధి లభించిందని, వంద మందికి పైగా రైతులకు పరోక్షంగా లాభం చేకూరుతోందన్నారు.



ఈ యూనిట్ స్థాపనకు సుమారు రూ.7.4 లక్షలు ఖర్చు కాగా, నెలకు రూ.2,88,750 స్థూల ఆదాయం వస్తుందని చెప్పారు. నిర్వహణ ఖర్చులు నెలకు రూ.2,10,000 ఉండగా, దాదాపు రూ.78,750 నికర లాభం వస్తోందని వివరించారు.
ఇలాంటి చిన్న తరహా పరిశ్రమలను జిల్లాలో మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి తెలిపారు.

## పంచాయతీల పునర్విభజనకు శ్రీకారం



**అమరావతి, మార్చి 9, (రిపబ్లిక్ న్యూస్)**
గ్రామ పంచాయతీ వ్యవస్థలో పాలనాపరమైన సంస్కరణల్లో భాగంగా జనాభా, ఆదాయం, భౌగోళిక ప్రాంతం ఆధారంగా పంచాయతీల పునర్విభజనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇంతకుముందే నియమించిన కమిటీ సిఫార్సుల మేరకు అన్నమయ్య, అనంతపురం, అనకాపల్లి, అల్లూరి, తూర్పుగోదావరి, అంబేడ్కర్ కోనసీమ, ఏలూరు, బాపట్ల, చిత్తూరు జిల్లాల్లోని పలు పంచాయతీలను గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 కేటగిరీలుగా, రూర్బన్ గ్రామ పంచాయతీలుగా వర్గీకరిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా జిల్లాల కలెక్టర్లు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ తగు చర్యలు తీసుకోవాలని, ఆయా జిల్లాల్లో వర్గీకరించిన గ్రామ పంచాయతీల నిధులు సజావుగా వినియోగించేందుకు సీఎఫ్ఎంఎస్ పోర్టల్‌లోని ఆన్‌లైన్ డేటాలో అవసరమైన మార్పులు చేయాలని ఖజానాల డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.

## ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలపై కచ్చితమైన తనిఖీలు చేయాలి

**రెవెన్యూ క్లినిక్ పెండింగ్ సమస్యలు త్వరగా పరిష్కరించాలి -జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 9)**
ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి సేవల నాణ్యతను మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆర్డీఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలకు ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, హౌసింగ్, రెవెన్యూ తదితర అంశాలపై జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని సూచించారు. ముఖ్యంగా మిడ్‌డే మీల్స్‌లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, రుచి వంటి అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. హౌసింగ్ కార్యక్రమంలో కూడా ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు.హౌసింగ్‌లో ఆప్షన్3 కింద కాంట్రాక్టర్లు నిర్మించిన 2,522 ఇళ్లలో నిర్మాణ లోపాలు గుర్తించబడినట్లు తెలిపారు. అందులో ఇప్పటివరకు 1,521 ఇళ్లలో లోపాలు సరిచేయగా, మిగిలిన 1,001




ఇళ్లలో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణంలో ఆదోని రూరల్, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి మరియు కర్నూలు మండలాల్లో గత వారం నుంచి ఎటువంటి పురోగతి లేకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడితేనే పనులు వేగవంతమవుతాయని పేర్కొన్నారు. ఆర్ ఎల్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని తెలిపారు.రెవెన్యూ క్లినిక్‌కు సంబంధించి వర్గీకరణ మార్పు, నిషేధిత జాబితా, ఇనామ్ భూముల అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మ్యుటేషన్‌కు వచ్చిన దరఖాస్తులు ఎస్ఎల్ఏ దాటి వెళ్లకుండా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు. అలాగే సుమోటో వెరిఫికేషన్‌కు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరగా పంపించాలని సూచించారు.
ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, క్లెయిమ్స్ మరియు డెమోగ్రాఫిక్ కరెక్షన్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, డీఈఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com